# గదిలో సముద్రం

## సినారె కవితాతత్త్వం



పరిశోధన

జె.వి.ఎస్.ఎల్.వరప్రసాద్

# తొలి పలుకు

చం!! చెరగని తెల్గు సంస్కృతికి చేయగవారు కవిత్వసేవ సం
బరపడె జ్ఞాన పీఠమది భాధ్యత దొచ్చెను పద్మభూషణకు
మురిసెను కొత్త రాజ్యసభ మోదము చెందెను తెల్గుతల్లి ఎ
వ్వరికది సాధ్యమోయనగ వారె 'సినారె' కవీంద్రుడేసుమా!

ఇది నండూరి రామకృష్ణమాచార్య గారి " ఆలోచనం" గ్రంథ ఆవిష్కరణ శుభ సందర్భంలో సినారె గురించి నేను ఆలపించిన పద్యం. తొలకరిచినుకు పచ్చడప్పు బిళ్ళలవలె నేలరాలినపుడు తేనెలూరే సుగంధం ఒక్కసారిగా గుప్పున పైకి ఎగసి వచ్చి ఏదో తెలుస్తున్న రోజుల్లో మొట్టమొదటి సారిగా "వచ్చిండన్నావరాల తెలుగు ఒకటేనన్నా" (తెలుగు జాతిమనది) అనే సినారె గేయం వినటం జరిగింది. అప్పటి నుంచి ఆయన కవితలు చదువుతూ వస్తున్నా. మొట్టమొదటి సారిగా హైదరాబాద్ త్యాగరాయగాన సభలో 22.07.1996 న సినారెను చూడటం జరిగింది. నాకు చిన్న చిన్న గేయాలు, పద్యాలు వ్రాయటం అలవాటు. వాటిని ఆడియోక్యాసెట్ల రూపంలో విడుదల చేస్తున్నప్పుడు ప్రతి కార్యక్రమానికి 'సినారె' అవిష్కర్తగా వుండటం, వాటిని గురించి అభిప్రాయాలు చెప్పటం నా అదృష్టంగా భావించాను, అప్పటి నుంచి ఆయన నాకు గురుతుల్యులయ్యారు. అప్పుడే సినారె కవితల పై ఎం.ఫిల్ చెయ్యాలని నిర్ణయించుకున్నాను. నా అదృష్టం కొద్దీ అనుకున్న విధంగానే సినారె కవితలపై ఎం.ఫిల్ చెయ్యడానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అవకాశాన్ని కల్పచింది. అయితే ప్రత్యేక మైన అంశాలున్న సినారె గ్రంథం ఏదని ఆలోచన వచ్చినపుడు. ఇలాంటి భావాలే కలిగివున్న గ్రంథాన్ని తేసుకుందా మనుకున్నా. ఆ పరిశీలనలో "గదిలో సముద్రం" అనే గ్రంథం నాపరిశోధనకు ఆధారం అయింది. దీనిలో 26 కవితలు 29 గజళ్ళు వుండటం ప్రత్యేకమైన అంశం. ఈ విషయాన్ని పర్యవేక్షకురాలైన డా!! అరుణ కుమారి గారికి తెలియజేశాను. ఆమెకూడా నా నిర్ణయంతో ఏకీ భవించడంతో నా పంట పండినట్లయ్యింది.

తెలుగు భాషా వికాసం

తెలుగు జాతి ప్రకాశం

# భాషా పతాక గీతం

రూపకల్పన : అధికార భాషా సంఘం

సాహిత్యం, సంగీతం : శ్రీ జిల్లెళ్ళ వరప్రసాద్   గానం : పద్మశ్రీ డాక్టర్ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : తెలుగు భాష వికాసమా – తెలుగు జాతి ప్రకాశమా

అను పల్లవి : తరతరాల యుగయుగాల తెలివెలుగుల విహంగమా
రెపరెపలాడే చరితల రాష్ట్రప్రగతి చిహ్నమా
నవనవోన్మేష నవ్య భవ్య పూర్ణ రాజమా
ధగధగ ధగధగ మెరిసే నిత్య సత్య పతాకమా
తెలుగునేల పుణ్యమా – తెలుగువారి ధన్యమా
తెలుగు జాతి శీలమా – తెలుగు వెలుగు శైలమా ॥తెలుగు॥

చరణం : తెలుగు తల్లి నుదుటిపైన దివ్యజ్ఞాన నేత్రమా
అజరామర యశోదీప్త కాలమాన యంత్రమా
సంస్కరించు సంస్కృతుల స్వరాలకాలవాలమా
స్వాగతాలతో నేసిన హరివిల్లుల పతంగమా ॥తెలుగు॥
చంపకమాలల సువర్ణకాంతి పుంజ తోరణమా
కరుణామయ క్రాంతదర్శమై కురిసిన ప్రవాహమా
సుస్వాగతమని పిలిచే "పూర్ణకుంభ" ప్రభాసమా
తిలకమా నిలయమా భాష్యమా నేస్తమా.. ॥తెలుగు॥

చరణం : ఉత్సాహపు ప్రోత్సాహపు ఉత్తేజపు తరంగమా
ఉచ్ఛ్వాసపు నిశ్వాసపు ఉత్ప్రేరక వసంతమా
కలకాలం తోడు నీడవై కలిసిన ప్రయాణమా
"కరవాలం" నీవై మము నడిపించే ప్రమాణమా.. ॥తెలుగు॥